
నల్లగొండ : జడ్పీలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది


పీఏపల్లి : గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, వివిధ సంఘాల నాయకులు


రామగిరి : గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, కొండూరు సత్యనారాయణ

# మహాత్ముడి అడుగు జాడల్లో పయనిద్దాం

- ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, భాస్కర్‌రావు, భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య
- జిల్లా వ్యాప్తంగా గాంధీ జయంతి

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 2 : మనమంతా మహాత్ముడి అడుగు జాడల్లో పయనించడమే మనం ఆయనకిచ్చే నివాళి అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా పీఏపల్లిలో గాంధీజి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన కలలు గన్న గ్రామ స్వరాజ్యం సీఎం కేసీఆర్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచ్ గొర్ల సైదమ్మ, నాయకులు పాల్వాయి రంగారెడ్డి, తెరా మణిపాల్‌రెడ్డి, జెల్లా వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి మహేందర్, శివశంకర్, ఉప్పల కోటేశ్వర్ పాల్గొన్నారు.
ఫోటో:– 2ఎంఎల్‌జీ 10– సాగర్‌రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


మిర్యాలగూడ : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

### మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం జాతిపిత 154వ జయంతి సందర్భంగా పట్టణంలోని సాగర్ రోడ్డులోగల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ మార్గం అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి వెంకటరమణాచౌదరి పాల్గొన్నారు.

### గాంధీమార్గం అనుసరణీయం : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

రామగిరి : బ్రిటీశ్ పాలకులను అహింసాయుత మార్గంలో ఎదురించి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ రామగిరి సెంటర్‌లోని గాంధీ పార్కులో మహాత్ముడి విగ్రహానికి కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్‌తో కలిసి పూలమాల వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేశ్‌గౌడ్, కౌన్సిలర్ యామ కవితాదయాకర్, నాయకులు మాలె శరణ్యారెడ్డి, బషీర్, మున్సిపల్ కమిషన్ రమణాచారి పాల్గొన్నారు


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

### నకిరేకల్‌లో రూ.15లక్షలతో గాంధీ విగ్రహం : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లో రూ.15 లక్షల సొంత ఖర్చుతో కొత్త గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో అరాచకపాలన రిపీట్ కాకుండా చూసుకుందామని, గాంధీజీ స్ఫూర్తితో అహింసా మార్గంలో ముందుకెల్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జడ్పీటీసీ మాద ధనలక్ష్మినగేశ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారానీకృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమ యాదగిరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు బ్రహ్మదేవర రామ్మోహన్, వీర్లపాటి నర్సింహారావు, సోమ రమేశ్ పాల్గొన్నారు.


నకిరేకల్ : పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, వివిధ సంఘాల నాయకులు


రామగిరి :ఎంజీయూలో నివాళులర్పిస్తున్న వీసీ గోపాల్‌రెడ్డి


నీలగిరి కళాశాలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ నాగేందర్‌రెడ్డి


కొండమల్లేపల్లి : మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు


దేవరకొండ : మున్సిపాలిటీలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న చైర్మన్ ఆలంపల్లి నర్సింహ


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చాడ కిషన్‌రెడ్డి


నార్కట్‌పల్లి : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు


డిండి : మహాత్ముడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మాధవరం సునీత, ఎంపీడీఓ గిరిబాబు


మిర్యాలగూడ రూరల్ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆగ్రోస్ చైర్మన్ విజసింహారెడ్డి, ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి


వేములపల్లి : గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పుట్టల సునీత


మునుగోడు : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్


కట్టంగూర్ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ ముత్తిలింగయ్య, ఎంపీడీఓ సునీత, అధికారులు


హాలియాలో : గాంధీ జయంతిలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ప్రతినిధులు, నాయకులు


నందికొండ : గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనూషాశరత్‌రెడ్డి, కౌన్సిలర్లు